నమస్తే తెలంగాణ
Telangana Today

నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 9 జూలై 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

చిన్న చిన్న గ్రామాలు.. చిరు ధాన్యాలకు కేంద్రాలు

ఐక్యరాజ్య సమితి 2023ను జనరల్ అసెంబ్లీ 'అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం'గా ప్రకటించింది. చిరు ధాన్యాల ఉత్పత్తి, ఆహార పదార్థంగా తయారీ, మార్కెటింగ్ పెంచడానికి, భారత్‌ను చిరు ధాన్యాల ప్రపంచ కేంద్రంగా ఉంచడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంవత్సరం 'సహకారం రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ ప్రణాళిక' అమలును సుసాధ్యం చేయడాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి-సాధించిన విజయాలు

- ఆత్మనిర్భర్ భారత్ సాధన లక్ష్యంగా సాగే ప్రయాణంలో గ్రామీణ ప్రజల జీవనోపాధికి భద్రత, ఆర్థిక సాధికారత భారత ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతలు.
- అదే నిబద్ధతతో గ్రామాల్లో సమీకృత వృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ఈ సంవత్సరం వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పరివర్తనను వేగవంతం చేయడానికి వ్యూహాత్మక చర్యలు చేపట్టింది.
- కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నిర్వహించే ప్రాయోజిత సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో లాభదాయకత, ఉత్పాదకత, సంపద పెంపొందించే కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించడం జరిగింది.
- ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలు, కొత్త కార్యక్రమాల నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి 2023-24 బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా పెంచడం జరిగింది.
- కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.1,25,036 కోట్లు కేటాయించారు. ఈ మొత్తం 2022-23 బడ్జెట్ సవరించిన అంచనాల కంటే 5 శాతం ఎక్కువ.
- అంతరాయం లేకుండా కొనసాగించే పథకాలకు కేటాయింపులతో పాటు, ప్రజా వినియోగం కోసం డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి, వ్యవసాయాన్ని త్వరితం చేసేందుకు నిధిని ఏర్పాటు చేయడానికి బడ్జెట్ కేటాయింపులు చేశారు.
- వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని రూ.20 లక్షల కోట్లకు పెంచడంతో పాటు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన అనే కొత్త పథకాన్ని ప్రారంభించడానికి రూ.6000 కోట్లు కేటాయించారు.
- వికేంద్రీకృత నిల్వ సామర్థ్యం, బహుళ ప్రయోజన సహకార సంఘాల ఏర్పాటును కూడా కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించారు.

స్థాయి పెంపు

- భారతదేశం తన అత్యున్నత గౌరవం, ప్రతిష్ట అభివ్యక్తీకరణకు ముఖ్యంగా జాతీయ పూర్వోత్తర సంబంధం రీత్యా చిరు ధాన్యాల పేరును 'శ్రీ అన్న'గా నామకరణం చేశారు.
- అనేక ప్రోత్సాహక, మద్దతు పథకాల వల్ల ఇళ్లలో ప్రతి వ్యక్తికి నెలకు దాదాపు 3 కిలో గ్రాములున్న చిరుధాన్యాల వినియోగం 14 కిలో గ్రాములకు పెరిగింది.
- ఇటీవల కాలంలో అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరుగుదల కారణంగా చిరు ధాన్యాలతో తయారైన ఆహార పదార్థాల విక్రయం కూడా దాదాపు 30 శాతం పెరిగింది.
- చిరు ధాన్యాలకు మరింత ప్రచారం కల్పించడానికి దేశంలోని 19 జిల్లాలను ఎంపిక చేసి 'ఒక జిల్లా, ఒక ఉత్పత్తి' పథకం కింద విస్తరణ కోసం జిల్లాకో చిరు ధాన్యానికి మరింత ప్రచారం కల్పిస్తున్నారు.
- ఇప్పుడు 500కు పైగా అంకుర సంస్థలు పెద్ద సంఖ్యలో రైతు ఉత్పత్తి సంస్థలు సూపర్ మార్కెట్‌లు, మాల్స్‌లో ప్రత్యక్ష విక్రయాల కోసం పలు రకాల చిరు ధాన్యాల ఆధారిత న్యూట్రి-పుడ్‌ల తయారీ ప్యాకేజింగ్‌లో నిమగ్నమై ఉన్నాయి.
- అదే విధంగా చిన్న చిన్న గ్రామాల్లో మహిళా స్వయం సహాయక బృందాలు చిరు ధాన్యాల ఆహార పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నాయి. అవి పట్టణాల్లోని మార్కెట్లలో కూడా ప్రవేశిస్తున్నాయి.
- ప్రభుత్వం చేపట్టిన చిరుధాన్యాల ప్రచారోద్యమం దాదాపు రెండున్నర కోట్ల మంది రైతుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి, సామాజిక-ఆర్థిక స్థితిగతుల వృద్ధికి గణనీయంగా దోహదపడింది.
- 'శ్రీ అన్న'గా నామకరణం జరిగిన చిరుధాన్యాలకు గల అపారమైన అవకాశాలను ప్రపంచ దేశాల దృష్టి పథంలో ఉంచి దర్శనం చేయించడానికి భారతదేశం న్యూఢిల్లీలో ప్రపంచ చిరు ధాన్యాల సమ్మేళనం (మార్చి 2023) నిర్వహించింది. సభను ప్రారంభించి ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన స్మారక తపాలా బిళ్లను, స్మారక నాణేన్ని ఆవిష్కరించారు.
- ఈ రంగానికి చెందిన జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు, నిపుణులు, సంబంధిత భాగస్వాములతో పాటు 75 లక్షల మంది రైతులు కూడా సమ్మేళనంలో పాల్గొన్నారు.
- ఇక ఆహార ఉత్పత్తి రంగం విషయానికి వస్తే 2022-23లో భారత్ 330 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు, 352 మిలియన్ టన్నుల ఉద్యానవన ఉత్పత్తులను సాధించి కొత్త రికార్డును నెలకొల్పింది.
- క్రితం సంవత్సరంతో పోలిస్తే ఆహార ధాన్యాల ఉత్పత్తి 4 శాతం (14 మిలియన్ టన్నులు), ఉద్యానవన ఉత్పత్తుల ఉత్పత్తి ఒక శాతం (5 మిలియన్ టన్నులు) పెరిగింది.
- దేశంలో 2022-23 సంవత్సరంలో (జూలై-జూన్ మధ్యలో) ప్రధాన ఆహార ధాన్యాలు వరి (బియ్యం), గోధుమలు ముునుపెన్నడు లేని రీతిలో అత్యధిక ఉత్పత్తిని నమోదు చేశాయి.
- వరి 135 మిలియన్ టన్నుల ఉత్పత్తి కాగా గోధుమలు 110 మిలియన్ టన్నులు ఉత్పత్తి అయ్యాయి.
- ఉద్యాన పంటలు, పండ్ల ఉత్పత్తి 108 మిలియన్ టన్నులుగా ఉంది.
- కూరగాయలు రికార్డు స్థాయిలో 213 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేశాయి.
- అఖిల భారత సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం ఒకటిన్నర రెట్ల స్థాయిలో కనీస మద్దతు ధరను నిర్ణయించే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం రబీ సీజన్‌లో వేసే తప్పనిసరి పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.
- మినహాయింపులు లేకుండా చూసినట్లయితే కందుల వంటి కాయ ధాన్యాలకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.425 చొప్పున మద్దతు ధరను పెంచుతున్నట్లు ప్రకటించారు.
- దీని తర్వాత ర్యాప్‌సీడ్, ఆవాలు (క్వింటాలుకు రూ.200), గోధుమలు, కుసుమ (క్వింటాలుకు రూ.150), బార్లీ, కందులు/ఉలవలు (క్వింటాలుకు వరుసగా రూ.115, రూ.105).
- ఈ పెంపు వల్ల ఇప్పుడు పెరుగుదల శాతం గోధుమలకు 102 శాతం, ర్యాప్‌సీడ్, ఆవాలకు 98 శాతం కాయ ధాన్యాలకు 89 శాతం శనగలు, బార్లీ 60 శాతం, కుసుమ 52 శాతంగా ఉంది.
- మద్దతు ధరలు పెంచిన తీరు చూసినట్లయితే పంటల సాగులో వైవిధ్యాన్ని ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తుంది. తద్వారా ఆహార భద్రతను బలోపేతం చేయాలని, రైతుల ఆదాయాన్ని పెంచాలని, దిగుమతులపై ఆధార పడటాన్ని తగ్గించాలని ప్రభుత్వ సంకల్పం.
- ఇదిలా ఉండగా కనీస మద్దతు ధరను సిఫారసు చేసే వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ గోధుమలు, బియ్యం సేకరణకు ఇప్పుడు అనుసరిస్తున్న ఓపెన్-ఎండ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని పూర్తిగా సమీక్షించాలని ప్రభుత్వానికి సూచించింది.
- ఈ కమిషన్/ సంఘం తన తాజా నివేదికలో దేశ వ్యాప్తంగా గోధుమలు, బియ్యం నిల్వలు అధికంగా పేరుకుపోవడం, పంటల తీరు/సాగు నమూనా వక్రీకరించడం, ప్రస్తుత విధానం కారణంగా భూగర్భ జలాల దుర్వినియోగం జరుగుతున్న తీరును నివేదికలో ప్రముఖంగా పేర్కొన్నారు.
- దేశంలో గోధుమలు, బియ్యం నిల్వలు జాతీయ ఆహార భద్రతా చట్టం ఇతర సంక్షేమ పథకాల ద్వారా నిర్దేశించిన దాని కంటే ఎక్కువగా ఉన్నాయి.
- ఈ సూచన చేసిన సందర్భాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ సంవత్సరం 'సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ ప్రణాళిక' అమలును సుసాధ్యం చేయాలనే సంకల్పాన్ని ప్రకటించింది.
- ఈ ప్రణాళిక అమలు ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సొసైటీల స్థాయిలో గిడ్డంగులు, అవసరార్థం నియామకాలు జరిపే కేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు మొదలైన వివిధ రకాల వ్యవసాయ-మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు.
- ఈ ప్రణాళిక లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సొసైటీలు, 13 కోట్లకు పైగా సభ్యులతో కూడిన విస్తృత నెట్‌పర్క్ ద్వారా ఆహార వృథాను గణనీయంగా తగ్గించడమే కాకుండా ఆహార భద్రతను బలోపేతం చేయడం, రైతుల ఆదాయాన్ని పెంచడానికి తోడ్పడే అంశాలపై యోచిస్తుంది.

యోజన సౌజన్యంతో...

వృద్ధి కోసం ఉపక్రమణ

- వర్తమాన ఆర్థిక సంవత్సరం (2023-24) బడ్జెట్ ప్రతిపాదన 'పీఎం ప్రోగ్రాం ఫర్ రిస్టోరేషన్, అవేర్‌నెస్ జనరేషన్, నరిష్‌మెంట్ అండ్ అమెలియోరేషన్ ఆఫ్ మదర్-ఎర్త్' పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- భూమాత ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు చేపట్టిన ఉద్యమానికి మద్దతివ్వడం ఈ ఉపక్రమణ లక్ష్యం.
- ఎరువుల స్థిరమైన సమతుల్య వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రత్యామ్నాయ ఎరువులను స్వీకరించి అనుసరించడం, ప్రత్యామ్నాయ సేద్యాన్ని ప్రోత్సహించడం, వనరుల పరిరక్షణ టెక్నాలజీ అమలు చేయడం దాని ఉద్దేశం.
- అంతేకాక గోబర్‌ధన్ ఉపక్రమణ కింద ఏర్పాటైన ప్లాంట్లలో ప్రత్యేకంగా ఉత్పత్తి చేసిన సేంద్రీయ ఎరువుల క్షేత్ర వినియోగాన్ని ప్రోత్సహించడానికి మెట్రిక్ టన్నుకు రూ.1500 చొప్పున మార్కెట్ అభివృద్ధి సాయం అందించాలనే ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- ప్రపంచంలోనే మొదటి ద్రవరూప ఎరువును విడుదల చేయడం మన దేశం సాధించిన అతి ముఖ్యమైన విజయం.
- ఈ ఏడాది ఏప్రిల్ 26న నానో-డీఏపీ లిక్విడ్ డీ-అమ్మోనియం ఫాస్ఫేట్ విడుదల చేశారు.
- నానో ఉత్పత్తికి 2021లో ఆమోదం లభించగా 2023లో దేశంలో దాదాపు 17 కోట్ల నానో యూరియా సీసాలను తయారు చేసేందుకు మౌలిక సదుపాయాలు కల్పించారు.
- 2023, మార్చి వరకు దాదాపు 6.3 కోట్ల సీసాలు ఉత్పత్తి చేశారు. అర లీటర్ అంటే 500 మిల్లీ లీటర్ల సీసా పంటపై చూపే ప్రభావం నూకల రూపంలో ఉన్న 45 కిలోల గ్రాన్యూల్స్ యూరియాకు సమానం.
- ఎరువులు ద్రవరూపంలో ఉపయోగించడం వల్ల ఎరువుల దిగుమతులు తగ్గుతాయి. తద్వారా విలువైన దేశ ఆదాయం, విదేశీ కరెన్సీ ఆదా అవుతుంది.
- అంతేకాకుండా ఇది ఎరువుల రంగంలో ఆత్మనిర్భరతకు దోహదం చేస్తుంది.
- రబీ సీజన్‌కు వ్యవసాయ క్షేత్రాల పోషకాలను అందించే ఫాస్ఫేటిక్, పొటాసిక్ ఎరువులకు రూ.22,303 కోట్ల సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది. దీంతో రైతులకు తక్కువ ధరల్లో ఎరువులు అందుబాటులోకి వస్తాయి.
- భారత్ ప్రతిష్టాత్మక జీ20 దేశాల బృందానికి అధ్యక్షత వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో (2023, జూన్ 15 నుంచి 17 వరకు) జీ20 బృంద దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశాన్ని నిర్వహించింది. జీ20 దేశాల దృష్టికోణం నుంచి ఆహారం, పోషకాహారం వాతావరణ పరిస్థితులకు అనువుగా ఉండే చురుకైన విధానంతో స్థిరమైన వ్యవసాయం సేద్యం విలువలను పెంచే సమీకృత శృంఖలాలు, ఆహార వ్యవస్థలు, వ్యవసాయ పరివర్తన కోసం డిజిటలైజేషన్ వంటి వివిధ సమస్యలు ఈ సమావేశంలో చర్చించారు.
- ఈ సమావేశం వల్ల కలిగిన రెండు కీలక ఫలితాలు: 1. ఆహార భద్రత, పోషకాహారంపై దక్కన్ హై సూత్రాలు 2023, 2. అంతర్జాతీయ చిరుధాన్యాలు ఇతర ప్రాచీన ధాన్యాల పరిశోధనకు ఉపక్రమణ 'మహారిషి' రూపకల్పన.
- ఆహార భద్రత సంక్షోభం ద్వారా ప్రభావితమైన సామాజిక వర్గాలకు బాధల నుంచి తక్షణ ఉపశమనం చేకూర్చి సాయం, మద్దతు తెలపడం ద్వారా పుంజుకోవడానికి తోడ్పడుతామని కూడా జీ20 దేశాలు ప్రతిజ్ఞ చేశాయి.

విద్య, ఉద్యోగ సమాచారం

రీసెర్చ్ అసోసియేట్లు..

సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ సిద్ధాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, జేఆర్ఎఫ్, ఆఫీస్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 22
- **వెబ్‌సైట్:** www.siddhacouncil.com

బీబీనగర్ ఎయిమ్స్‌లో...

బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** సీనియర్ ఐటీ కన్సల్టెంట్, సిస్టమ్ అనలిస్ట్, కన్సల్టెంట్ (ఆడిట్), కన్సల్టెంట్ (ప్రొక్యూర్‌మెంట్)
- **దరఖాస్తు:** నిర్ణీత నమూనాలో
- **వెబ్‌సైట్:** https://aiimsbibinagar.edu.in

ఎంటెక్ కోర్సులు

చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్‌లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** ఎంటెక్, పీజీ డిప్లొమా, పీహెచ్‌డీ, డాక్టోరల్
- **స్పెషలైజేషన్లు:** ఏఐ, ఎంఎల్, ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్, బిజినెస్ అనలిటిక్స్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 10
- **వెబ్‌సైట్:** https://www.nitttrc.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ:పాలిటీ, పోటీ పరీక్షల ప్రత్యేకం : కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఈపూర్ శాసనంతో విష్ణుకుండినులు అందించిన సమాచారం?



1. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.
ఎ. ఇక్ష్వాకు వంశస్థులు మాతృ నామాన్ని ధరించరు
బి. ఇక్ష్వాకుల కాలంనాటి సమాజం మాతృస్వామ్య వ్యవస్థను కలిగి ఉంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండు కావు

2. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ఇక్ష్వాకుల శాసనాలు ఎక్కువగా అమరావతిలో దొరికాయి
బి. ఇక్ష్వాకుల రాజ చిహ్నం సింహం
సి. ఇక్ష్వాకులు తమ శాసనాల్లో ప్రాకృతానికి, సంస్కృతానికి బ్రహ్మ లిపిని ఉపయోగించారు
డి. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొదటి సంస్కృత శాసనాలు చేసింది ఇక్ష్వాకులే
1) బి, సి, డి 2) ఎ, బి
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

3. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
ఎ. శాసనాల్లో శిల్పాల పేర్లు, కాలం ముద్రించడం ఇక్ష్వాకుల కాలంలోనే ప్రారంభమైంది
బి. హారితి అనే దేవతను చిన్నపిల్లల దేవతగా పూజించేవారు
సి. ఇక్ష్వాకుల కాలంలో సామంతులు మహాతలవర అనే బిరుదును తీసుకునేవారు
డి. ప్రాచీన కాలంలో ప్రస్తుత అమరావతిని సెతగిరి అనేవారు
1) డి 2) ఎ
3) సి, డి 4) ఎ, సి

4. జతపరచండి.

ఎ. అల్లూరి శాసనం	1. వీర పురుష దత్తుడు
బి. గురజాల శాసనం	2. రుద్ర పురుష దత్తుడు
సి. గుమ్మడిదుర్రు శాసనం	3. వసిష్ఠీ పుత్ర శ్రీ ఎహుబల శాంతమూలుడు
డి. కేశినపల్లి శాసనం	4. వసిష్ఠీ పుత్ర శ్రీ శాంతమూలుడు

1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

5. కింది వాటిలో శ్రీపర్వతం అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీశైలం కొండ
2) నాగార్జున కొండ
3) అమరావతి నుంచి నాగార్జున కొండ వరకు ఉన్న పర్వతం
4) నాగార్జున కొండ నుంచి శ్రీశైలం వరకు ఉన్న పర్వతం

6. జతపరచండి.

ఎ. తలవర	1. కోశాధికారి
బి. తలరి	2. న్యాయమూర్తి
సి. మహాదండ నాయక	3. గ్రామ రక్షకుడు
డి. కోష్టగారిక	4. గ్రామ అధికారి

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-1, బి-4, సి-3, డి-2
4) ఎ-3, బి-2, సి-1, డి-4

7. జతపరచండి.

ఎ. పుష్ప భద్రస్వామి ఆలయం	1. హరిత పుత్ర వీర పురుష దత్తుడు
బి. నోడగిరేశ్వర ఆలయం	2. సేనాపతి ఎలిసిరి
సి. సర్వ దేవాలయం	3. ఎహుబల శాంతమూలుడు
డి. అష్టభుజ స్వామి ఆలయం	4. సున శేనుడు

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-1, బి-2, సి-3, డి-4

8. ఇక్ష్వాకుల కాలంలో విధించిన పన్నులకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.
1) వృత్తులపై ఎలాంటి పన్నులు విధించలేదు
2) భూమి శిస్తును ధాన్య రూపంలో చెల్లిస్తే మేయము అనేవారు
3) పశువులపై పుల్లరి అనే పన్నును విధించే వారు
4) భూమి శిస్తును ధన రూపంలో చెల్లిస్తే హిరణ్య లేదా ధేయం అనేవారు

9. కశ్మీర్, శ్రీలంక, టిబెట్ ప్రాంతాల నుంచి వచ్చిన బౌద్ధ సన్యాసులకు దానాలు చేసిన ఇక్ష్వాకుల కాలానికి చెందిన స్త్రీ ఎవరు?
1) అడవి శాంతి శ్రీ
2) కొడబలిసిరి
3) మహాదేవి
4) ఉపాసిక బోధి శ్రీ

10. ఉపాసక/ఉపాసిక అంటే?
1) సన్యాస జీవితం గడిపే జైనులు
2) సన్యాస జీవితం గడిపే బౌద్ధులు
3) సంసార జీవితం గడిపే జైనులు
4) సంసార జీవితం గడిపే బౌద్ధులు

11. నాగార్జున కొండలోని బౌద్ధ కట్టడాలను ధ్వంసం చేసినవారు?
1) పల్లవులు
2) బృహత్పలాయనులు
3) విష్ణుకుండినులు
4) ఆనంద గోత్రికులు

12. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.
ఎ. వైదిక మతంలో స్త్రీలకు మోక్షం నిరాకరించబడింది
బి. ఇక్ష్వాకుల అంతఃపురం స్త్రీలు బౌద్ధ మతాన్ని ఆదరించారు
1) ఎ, బి 2) ఎ
3) బి 4) పై రెండు కావు

13. జతపరచండి.

ఎ. కాల్డ్‌వెల్	1. తమిళ ప్రాంతం
బి. వోగెల్	2. నల్లమల ప్రాంతం
సి. డా. భండార్కర్	3. కన్నడ ప్రాంతం
డి. గోపాలా చారి	4. ఆంధ్ర ప్రాంతం

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-3, బి-4, సి-1, డి-2

14. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. జగ్గయ్యపేట శాసనం మాఠరీపుత్ర శ్రీవీరపురుషదత్తుడిని మహారాజు అని సంబోధిస్తుంది
బి. ఇక్ష్వాకుల రాజధాని శ్రీపర్వతం లేదా విజయపురి
సి. ఉజ్జయిని గుర్తు, ఏనుగు బొమ్మ గుర్తు ఉన్న ఇక్ష్వాకుల నాణేలు సీసం, రాగిలతో చేశారు
డి. రాజులు శైవమతాన్ని ఆదరిస్తే, అంతఃపురం స్త్రీలు మాత్రం జైన మతాన్ని అవలంబించారు
1) బి, సి, డి 2) ఎ, బి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

15. నాగార్జున కొండలో బుద్ధుని ధాతువును నిక్షిప్తం చేసి, మహాచైత్య విహారాన్ని పునర్నిర్మించిన అంతఃపుర స్త్రీ ఎవరు?
1) ఉపాసిక బోధిశ్రీ 2) మహాదేవి
3) కొడబలిసిరి 4) శాంతిసిరి

16. ఇక్ష్వాకులకు సంబంధించి కింది వాటిలో తప్పుగా ఉన్న వాటిని గుర్తించండి.
ఎ. దేవదాసి పద్ధతిని వీరు ప్రవేశపెట్టారు
బి. వీరి కాలంలో బౌద్ధ మతానికి స్వర్ణ యుగంగా చెప్పవచ్చు
సి. హారితిమాత ఆలయం నాగార్జున కొండలో నిర్మించారు
డి. మతంలో విరాగల్ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు
1) ఎ, బి 2) బి, సి
3) బి 4) ఎ

17. తెలంగాణకు సంబంధించి కింది ప్రాంతాల్లో సింహాల విహారం ఎక్కడ ఉంది?
1) నేలకొండపల్లి
2) ధూళి కట్ట
3) ఫణిగిరి
4) నాగార్జున కొండ

18. సూర్యాపేట జిల్లాలోని ఫణిగిరి దేనికి ప్రసిద్ధి చెందింది?
1) లింగమంతుల జాతర
2) బౌద్ధ క్షేత్రం
3) నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం ఆరంభమైంది
4) మూసీ నది కృష్ణాలో ప్రవేశిస్తుంది

19. విష్ణుకుండినుల కాలంనాటి హిందూ ఆలయాల్లో లభ్యమైన దేవత శిల్పాలు అవి దొరికిన ప్రాంతాలను జతపరచండి.

ఎ. కొండమోటు	1. మహిషాసురమర్దిని శిల్పం
బి. కోడూరు	2. శివపార్వతుల శిల్పం
సి. ఎలాల్ గోవింద రావుపేట	3. పంచవీరుల ఫలకం
డి. వెంగి	4. భూవరాహ, నరసింహమూర్తి శిల్పాలు

1) ఎ-1, బి-4, సి-2, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-1, సి-4, డి-2

20. నటరాజ, అర్ధనారీశ్వరుడు, దుర్గామాత శిల్పాలు కింది ఏ గుహలో ఉన్నాయి?
1) కీసర గుట్ట 2) మొగల్రాజపురం
3) ఉండవల్లి 4) ఇంద్రకీలాద్రి

21. విష్ణుకుండినులు చేసిన శాసనాలు అవి అందించిన సమాచారానికి సంబంధించి తప్పుగా ఉన్న దాన్ని గుర్తించండి.
1) చైతన్యపురి శాసనం - హీనయాన బౌద్ధ విహారం నిర్మాణం
2) తుమ్మల గుడి శాసనం - గోవిందరాజు విహారానికి గ్రామాలు దానం
3) ఈపూర్ శాసనం - బ్రాహ్మణులకు గో, హిరణ్య, భూదానాలు చేయడం
4) కాన్‌పూర్ శాసనం - దంతముఖ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

22. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. జనాశ్రయ ఛందోవిచ్ఛిత్తి గ్రంథ రచయిత గణస్వామి
బి. ప్రమాణ సముచ్చయ అనే గ్రంథాన్ని రచించింది దిగ్నాగుడు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండు కావు

23. జతపరచండి.

ఎ. ముదిగొండ చాళుక్యులు	1. వర్ధమానపురం
బి. నతవాడి వంశస్థులు	2. మూడపల్లి, ఇనుగుర్తి
సి. కందూరు చోడులు	3. పానగల్లు
డి. గోనహైహయవంశం	4. కొరవి సీమ, మంచి కొండ నాడు

1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-4, బి-2, సి-3, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

24. జతపరచండి.

ఎ. రామడుగు విషయ	1. నిజామాబాద్
బి. సబ్బినాడు	2. ఆదిలాబాద్
సి. చెన్నూరు	3. కరీంనగర్
డి. పోదననాడు	4. నల్లగొండ, మహబూబ్‌నగర్

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

25. జతపరచండి.

ఎ. జినవల్లభుడు (జైనం)	1. వేములవాడ చాళుక్యులు
బి. దిగ్నాగుడు(బౌద్ధం)	2. బాదామి చాళుక్యులు
సి. ఆచార్య నాగార్జునుడు (బౌద్ధం)	3. విష్ణుకుండినులు
డి. సుదర్శనాచార్యులు (శైవం)	4. శాతవాహనులు

1) ఎ-1, బి-3, సి-4, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-2, బి-4, సి-3, డి-1

గ్రూప్స్ ప్రత్యేకం
ప్రాచీన తెలంగాణ చరిత్ర

జవాబులు

1.2	2.1	3.1	4.2
5.4	6.1	7.2	8.1
9.4	10.4	11.1	12.1
13.1	14.3	15.4	16.4
17.4	18.2	19.4	20.2
21.4	22.3	23.2	24.2
25.1	26.1		

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్